E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 30-06-2025 (వారం) సోమవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



ఆపరేషన్ సిందూర్'.. రక్షణ అధికారి వ్యాఖ్యల ఉద్దేశం అది కాదు: భారత ఎంబసీ వివరణ » 2లో

# వైద్య నిర్లక్ష్యం..?
## మూడు నెలల చిన్నారి మృతి,



ఈ కబురు : సూర్యాపేటలో మరోసారి ప్రైవేట్ హాస్పిటల్ నిర్లక్ష్యం ప్రాణం తీసిన ఘటన చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని ప్రైమ్ చిన్నపిల్లల హాస్పిటల్‌లో వైద్యుల దౌర్జన్యం వల్లే తమ మూడున్నర నెలల బాలుడు మృతిచెందాడంటూ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు దిగారు. దీంతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తుంగతుర్తి మండలం గుడితండాకు చెందిన జాటో జలంధర్, మనిషా దంపతులకు ఇదే మొదటి సంతానం. నాలుగు రోజుల క్రితం శిశువుకు జ్వరం రావడంతో, వారు జిల్లా కేంద్రంలోని ప్రైమ్ హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రారంభంలో శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలపగా, రెండురోజుల తర్వాత ఆరోగ్యం క్షీణిస్తుందని తల్లిదండ్రులు సమాచారం ఇచ్చినప్పటికీ హాస్పిటల్ సిబ్బంది పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.

తరువాయి 2లో

## తెలంగాణలో మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంపు » 2లో




# "రాష్ట్రంలో అవినీతి
## కళ్లముందే సాగుతోంది కేంద్ర హోంమంత్రి
## అమిత్ షా ధ్వజం



- బీఆర్ఎస్ ప్రభుత్వానికి మించి అవినీతికి పాల్పడుతోంది
- ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు వచ్చాయి
- సిందూర్‌పై రాహుల్‌బాబా పిచ్చి ప్రశ్నలు వేస్తున్నారు
- పదేళ్లలో పాకిస్తాన్‌కు భారత్ తడాఖా ఏంటో చూపించాం
- మావోయిస్టులు వెంటనే హత్యాకాండను విడిచి లొంగిపోవాలి
- పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం..లోగో ఆవిష్కరణ
- నిజామాబాద్ రైతు మహా సమ్మేళనం సభలో ప్రసంగం
- రేవంత్ సర్కార్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజం

**ఈ కబురు, నిజామాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఢిల్లీలో కాంగ్రెస్ నాయకత్వానికి ఏటీఎంలా మారిందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు వచ్చాయని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కాళేశ్వరం, స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సింగరేణి నియామకాల వంటి వాటి ద్వారా రాష్ట్రాన్ని భారీగా లూటీ చేసి, ఏటీఎంలా మార్చి దోచేసుకుందని ఆరోపించారు.**

ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, ఎంపీ అర్వింద్, బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిలతో కలిసి అమిత్‌షా ప్రారంభించారు. పసుపు రైతులతో మాట్లాడారు. పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. రైతు మహా సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

**అధికారం మారినా అవినీతి మారలేదు**

'రాష్ట్రంలో అధికారం మారినప్పటికీ అవినీతి మారలేదు. బీఆర్ఎస్ చేసిన అవినీతిపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేసులు నమోదు చేయడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి మించి అవినీతికి పాల్పడుతోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలి. ఆపరేషన్ సిందూర్‌కు ఆధారాలు చూపించాలంటూ రాహుల్‌బాబా ఏవేవో పిచ్చి ప్రశ్నలు వేస్తున్నాడు. మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో పాకిస్తాన్‌కు భారత్ తడాఖా ఏంటో చూపించింది. పదేళ్లలో మూడుసార్లు ఆ దేశంపై దాడి చేసింది. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ చేశాం. యూరి, పుల్వామా, పహల్‌గామ్ దాడులకు ధీటైన బదులు ఇచ్చాం. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ గడ్డపైకి వెళ్లి దాడి చేశాం. అక్కడి ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. కీలక టెర్రరిస్టులను మట్టుబెట్టింది. కానీ గతంలో కాంగ్రెస్ సర్కార్.. పాకిస్తాన్ విషయంలో మెతక వైఖరి అవలంబించింది..' అని అమిత్‌షా విమర్శించారు. 'దేశ భద్రతను మోదీ ప్రభుత్వం పటిష్ఠం చేస్తోంది. దేశంలో అశాంతికి కారణమైన నక్సల్స్ ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టాం. (ఆపరేషన్ కగార్ చేయాలా.. వద్దా అని సభికులను ప్రశ్నించారు) దశాబ్దాలుగా నక్సల్స్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. లొంగిపోవాలని గతంలోనే హెచ్చరించినా లొంగిపోలేదు. అందుకే కగార్ చేపట్టాం. 2026 మార్చిలోగా దేశంలో నక్సల్స్ లేకుండా చేసి ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. మావోయిస్టులు వెంటనే హత్యాకాండను విడిచి లొంగిపోవాలి..' అని కేంద్ర హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

తరువాయి 2లో


ద్రవిడ్ అప్పుడే తప్పు కుంటానని చెప్పాడు :రోహిత్ శర్మ » 6లో



'కాంటా లగా' ఫేమ్ షఫాలీ మృతి.. కారణమిదేనా..? » 5లో



నికర ఇంధన ఎగుమతిదారుగా భారత్ » 4లో



# 15 మంది ఎమ్మెల్యేలపై చంద్రబాబు ఆగ్రహం



ఈ కబురు,అమరావతి: తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి గైర్హాజరైన 15మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో ఉండటంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నియోజకవర్గాల్లో ప్రజలకు దూరంగా ఉండటం సరికాదని సమావేశం ముగింపు సందర్భంగా.. గట్టిగా హెచ్చరించారు. ఆహ్వానితుల్లో 56మంది గైర్హాజరయ్యారని సీఎం అసహనం వ్యక్తంచేశారు. ఉదయం ఎంత మంది వచ్చారు, సంతకాలు పెట్టి ఎంత మంది వెళ్లిపోయారు, సమావేశం చివరి వరకూ ఎంత మంది ఉన్నారో అందరి లెక్కలు తన వద్ద ఉన్నాయన్నారు. ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. గైర్హాజరుకు కారణాలు అడిగితే కొందరు విదేశీ పర్యటనలు అన్నారు, ఇంకొంతమంది దైవ దర్శనాలు అని సమాధానం ఇచ్చారని నేతల గైర్హాజరుపై చంద్రబాబు చురకలు అంటించారు. పార్టీ కార్యక్రమాలకంటే ఇతరత్రా ఎక్కువయ్యాయా అని నిలదీశారు. దేవాలయ సందర్శనలు మరో రోజు పెట్టుకోవచ్చు కదా అని అభిప్రాయపడ్డారు. తరచూ విదేశీ పర్యటనలు పెట్టుకునేవారు ఇక ఫారిన్‌లోనే ఉండటం మంచిదని హితవు పలికారు. తానా, ఆటాలకు టిక్కెట్లు బుక్ చేసుకున్న వారి జాబితా కూడా తన వద్ద ఉందని నేతలతో సీఎం అన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన తెలుగుదేశం విస్తృత స్థాయి సమావేశం సాయంత్రం 6.30 గంటల వరకు కొనసాగింది.




త్రిభాషా విధానం.. వెనక్కి తగ్గిన మహారాష్ట్ర సర్కారు » 3లో



కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్ » 2లో

# పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి..
## తొక్కిసలాటలో ముగ్గురి మృతి



ఈ కబురు: ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. మృతులను ప్రేమకాంత మొహంతి (80), బసంతి సాహూ (36), ప్రభాతి దాస్ (42)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు.పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రథయాత్ర ముగిసిన తర్వాత శనివారం జగన్నాథ ఆలయం నుంచి రథాలు శారద బలి వద్దకు చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 4.20 గంటల సమయంలో రథాలపై ఉన్న దేవతలను చూడటానికి భక్తులు గుండిచా ఆలయం వద్దకు భారీగా చేరుకున్నారు. దర్శనం కోసం అందరూ ఒక్కసారిగా ముందుకు రావడంతో తొక్కిసలాట నెలకొంది. వెంటనే స్పందించిన భద్రతా బలగాలు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించాయి. ఈ ఘటనపై ఒడిశా మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు.

తరువాయి 2లో

కిమ్ రాజ్యంలో 'రిసార్ట్ బీచ్'.. 54 హోటళ్లు, పబ్‌లు..! » 2లో



మొదటి పేజీ తరువాయి

# "రాష్ట్రంలో అవినీతి కళ్లముందే సాగుతోంది కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధ్వజం



ఈ కబురు, నిజామాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతోందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఢిల్లీలో కాంగ్రెస్ నాయకత్వానికి ఏటీఎంలా మారిందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు వచ్చాయని అన్నారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం కూడా కాళేశ్వరం, స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, సింగరేణి నియామకాల వంటి వాటి ద్వారా రాష్ట్రాన్ని భారీగా లూటీ చేసి, ఏటీఎంలా మార్చి దోచేసుకుందని ఆరోపించారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎంపీ అర్వింద్, బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిలతో కలిసి అమిత్‌షా ప్రారంభించారు. పసుపు రైతులతో మాట్లాడారు. పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. రైతు మహా సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

అధికారం మారినా అవినీతి మారలేదు

'రాష్ట్రంలో అధికారం మారినప్పటికీ అవినీతి మారలేదు. బీఆర్‌ఎస్ చేసిన అవినీతిపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేసులు నమోదు చేయడం లేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి మించి అవినీతికి పాల్పడుతోంది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు నాయకులు, కార్యకర్తలు సంకల్పం తీసుకోవాలి. ఆపరేషన్ సిందూర్‌కు ఆధారాలు చూపించాలంటూ రాహుల్‌బాబా ఏవేవో పిచ్చి ప్రశ్నలు వేస్తున్నాడు. మోదీ ప్రభుత్వం గత పదేళ్లలో పాకిస్తాన్‌కు భారత్ తడాఖా ఏంటో చూపించింది.

పదేళ్లలో మూడుసార్లు ఆ దేశంపై దాడి చేసింది. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ చేశాం. యూరి, పుల్వామా, పహల్‌గామ్ దాడులకు ధీటైన బదులు ఇచ్చాం. ఆపరేష□న్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ గడ్డపైకి వెళ్లి దాడి చేశాం. అక్కడి ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. కీలక టెర్రరిస్టులను మట్టుబెట్టింది. కానీ గతంలో కాంగ్రెస్ సర్కార్.. పాకిస్తాన్ విషయంలో మెతక వైఖరి అవలంబించింది..' అని అమిత్‌షా విమర్శించారు. 2026 మార్చిలోగా నక్సల్స్ ఏరివేత

'దేశ భద్రతను మోదీ ప్రభుత్వం పటిష్ఠం చే□స్తోంది. దేశంలో అశాంతికి కారణమైన నక్సల్స్ ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టాం. (ఆపరేషన్ కగార్ చేయాలా.. వద్దా అని సభికులను ప్రశ్నించారు) దశాబ్దాలుగా నక్సల్స్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. లొంగిపోవాలని గతంలోనే హెచ్చరించినా లొంగిపోలేదు. అందుకే కగార్ చేపట్టాం. 2026 మార్చిలోగా దేశంలో నక్సల్స్ లేకుండా చేసి ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటాం. మావోయిస్టులు వెంటనే హత్యాకాండను విడిచి లొంగిపోవాలి..' అని కేంద్ర హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

పసుపు పంటకు రాజధానిగా ఇందూరు

'తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీ మేరకు మోదీ ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. భారతీయ సంప్రదాయాల్లో, ఔషధాల తయారీలో వినియోగించే పసుపు పంటను నిజామాబాద్ జిల్లా రైతాంగం అధికంగా సాగు చేస్తోంది. అందుకే ఈ ప్రాంత రైతుల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రధాని మోదీ నిజామాబాద్‌లో పసుపు బోర్డును నెలకొల్పారు. ఇప్పుడు నిజామాబాద్ పసుపు పంటకు రాజధాని నగరంగా మారింది. నిజామాబాద్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వస్తుంది. అనేక దశాబ్దాలుగా ఈ పంట పండిస్తున్నప్పటికీ రైతులకు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా లాభాలు సమకూరడం లేదు. ప్రస్తుతం బోర్డు ఏర్పాటుతో పసుపు రైతులకు ఇప్పుడు అందుతున్న మద్దతు ధర కంటే రానున్న రెండు మూడు సంవత్సరాల్లో క్వింటాలుకు అదనంగా కనీసం రూ.7 వేల వరకు ఎక్కువ ధర దక్కుతుంది. ఎగుమతులు భారీగా పెరిగితే ధర కూడా భారీగా పెరిగిపోతుంది. పసుపు బోర్డు ద్వారా రైతులకు నాణ్యమైన పంటను సాగు చేసేలా శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు ప్యాకింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, ఎగుమతుల వరకు దళారుల ప్రమేయం లేకుండా చేయడం జరుగుతుంది. 2030 వరకు అంతర్జాతీయ స్థాయిలో ఒక బిలియన్ డాలర్ల విలువ చేసే పసుపు ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం భారత్ కోఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్, ఆర్గానిక్ పంటను ప్రోత్సహించేందుకు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను నెలకొల్పుతోంది..' అని అమిత్‌షా వెల్లడించారు.

స్థానిక రైతుల పోరాటం ఫలించింది: తుమ్మల

తెలంగాణ పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. బోర్డు ఏర్పాటుతో ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయిందని అన్నారు. బోర్డు ద్వారా అధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ, సరికొత్త పరిశోధనలు, మెరుగైన మార్కెటింగ్, ఎగుమతుల వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన చేస్తోందని, తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేశామని చెప్పారు. బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. పసుపు బోర్డును ఏర్పాటు చేసినందుకు ప్రధాని మోదీకి, అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బోర్డు కార్యదర్శి భవానిశ్రీ, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, సీపీ సాయిచైతన్య, కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# వైద్య నిర్లక్ష్యం..? మూడు నెలల చిన్నారి మృతి, హాస్పిటల్ ముందు ఉద్రిక్తత



ఈ కబురు : సూర్యాపేటలో మరోసారి ప్రైవేట్ హాస్పిటల్ నిర్లక్ష్యం ప్రాణం తీసిన ఘటన చోటుచేసుకుంది. జిల్లా కేంద్రంలోని ప్రైమ్ చిన్నపిల్లల హాస్పిటల్‌లో వైద్యుల దౌర్జన్యం వల్లే తమ మూడున్నర నెలల బాలుడు మృతిచెందాడంటూ కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు దిగారు. దీంతో ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.తుంగతుర్తి మండలం గుడితండాకు చెందిన జాటో జలంధర్, మనిషా దంపతులకు ఇదే మొదటి సంతానం. నాలుగు రోజుల క్రితం శిశువుకు జ్వరం రావడంతో, వారు జిల్లా కేంద్రంలోని ప్రైమ్ హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రారంభంలో శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలపగా, రెండురోజుల తర్వాత ఆరోగ్యం క్షీణిస్తుందని తల్లిదండ్రులు సమాచారం ఇచ్చినప్పటికీ హాస్పిటల్ సిబ్బంది పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.ఆరోగ్యం మరింత విషమించడంతో శిశువును ఖమ్మం తరలించే ప్రయత్నంలో ఉండగానే బాలుడు మార్గమధ్యలో మృతి చెందాడు. తమ కుమారుడు ప్రైవేట్ హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే మృతిచెందాడంటూ హాస్పిటల్ ఎదుట బంధువులు ధర్నాకు దిగారు. అల్లర్ల సమయంలో బంధువులు హాస్పిటల్ అద్దాలను ధ్వంసం చేయడంతో పాటు, ఒకరు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నంలో బంధువులతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఆగ్రహించిన వారు హాస్పిటల్ పై రాళ్లు రువ్వగా, అందులో ఒకటి కానిస్టేబుల్ తలపై తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన కానిస్టేబుల్‌ను ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటన నేపథ్యంలో హాస్పిటల్ ఎదుట భద్రత కట్టుదిట్టం చేయగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు హాస్పిటల్‌ను తాత్కాలికంగా సీజ్ చేసి విచారణ చేపట్టారు. బాధిత కుటుంబం తగిన న్యాయం అందించాలని అధికారులను కోరింది.

మొదటి పేజీ తరువాయి

# తెలంగాణలో మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంపు



**ఈ కబురు: తెలంగాణలో మెడికోలకు భారీగా స్టైఫండ్ పెరిగింది. ఒకేసారి 15 శాతం పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. మెడికల్, డెంటల్ స్టూడెంట్‌స్‌తో పాటు, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాన్ని సైతం ప్రభుత్వం పెంచింది.ఈ పెంపుతో ఇంటర్న్‌లకు నెలకు రూ.29,792, పీజీ డాక్టర్లకు ఫస్ట్ ఇయర్‌లో రూ.67,032, సెకండ్ ఇయర్‌లో రూ.70,757, ఫైనల్ ఇయర్‌లో రూ.74,782 చొప్పన స్టైఫండ్ అందనుంది. సూపర్ స్పెషాలిటీ స్టూడెంట్లకు ఫస్ట్ ఇయర్‌లో రూ.1,06,461, సెకండ్ ఇయర్‌లో రూ.1,11,785, థర్డ్ ఇయర్‌లో రూ.1,17,103 చొప్పన స్టైఫండ్ అందనుంది. అలాగే, సీనియర్ రెసిడెంట్లకు డాక్టర్లకు ఇచ్చే గౌరవ వేతనాన్ని రూ.92,575 నుంచి రూ.1,06,461 పెంచుతున్నట్టు ప్రభుత్వం జీవోలో పేర్కొంది.**

మొదటి పేజీ తరువాయి


# పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి.. తొక్కిసలాటలో ముగ్గురి మృతి

ఈ కబురు: ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడ్డారు. మృతులను ప్రేమకాంత మొహంతి (80), బసంతి సాహూ (36), ప్రభాతి దాస్ (42)గా గుర్తించినట్లు అధికారులు తెలిపారు.పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. రథయాత్ర ముగిసిన తర్వాత శనివారం జగన్నాథ ఆలయం నుంచి రథాలు శారద బలి వద్దకు చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 4.20 గంటల సమయంలో రథాలపై ఉన్న దేవతలను చూడటానికి భక్తులు గుండిచా ఆలయం వద్దకు భారీగా చేరుకున్నారు. దర్శనం కోసం అందరూ ఒక్కసారిగా ముందుకు రావడంతో తొక్కిసలాట నెలకొంది. వెంటనే స్పందించిన భద్రతా బలగాలు క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించాయి. ఈ ఘటనపై ఒడిశా మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు.పూరీ రథయాత్రకు శనివారం భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక జనసమూహం, అలసట కారణంగా దాదాపు 750 మంది భక్తులు అస్వస్థతకు గురవ్వడంతో అధికారులు వారిని ఆస్పత్రికి తరలించారు. వారిలో చాలామందిని ప్రథమ చికిత్స తర్వాత డిశ్చార్జ్ చేశారు. తీవ్ర అనారోగ్యానికి గురైన 12 మంది భక్తులు కటక్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.దర్యాప్తునకు ఉన్నత స్థాయి కమిటీ..ఈ ఘటనపై ఒడిశా సీఎం మోహన్ చరణ్ స్పందించారు. ప్రభుత్వం తరఫున క్షమాపణలు కోరారు. భద్రతా వైఫల్యంపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే తొక్కిసలాట చోటుచేసుకుందని భక్తులు ఆరోపించారు. అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు



మొదటి పేజీ తరువాయి

# కిమ్ రాజ్యంలో 'రిసార్ట్ బీచ్'.. 54 హోటళ్లు, పబ్‌లు..!



ఈ కబురు: కొవిడ్19 నేపథ్యంలో సరిహద్దు ఆంక్షలు విధించిన ఉత్తర కొరియా .. ఇటీవలే వాటికి ద్వారాలు తెరిచింది. ఈ క్రమంలో పర్యాటకంపై దృష్టి పెట్టిన కిమ్ జోంగ్ ఉన్ 'రిసార్ట్ బీచ్' పేరుతో అంతర్జాతీయ స్థాయిలో భారీ ప్రాజెక్టును చేపట్టారు. ఇటీవల ఇది పూర్తికాగా కిమ్ తాజాగా పరిశీలించారు. జులై 1 నుంచి దేశీయ పర్యటకులను ఇక్కడ అనుమతించనున్నట్లు తెలుస్తోంది. విదేశీ పర్యటకులపై మాత్రం స్పష్టత లేదు.

దేశంలో పర్యాటకానికి ఊతమిచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టిన కిమ్.. వొన్సన్ కల్మా తీరంలో రిసార్ట్ బీచ్ పేరుతో భారీ ప్రాజెక్టు చేపట్టారు. ఈ నిర్మాణం ఇటీవల పూర్తయ్యింది. 54 హోటళ్లు, సినిమా హాళ్లు, పబ్‌లు, వాటర్ పార్కులతోపాటు అనేక సదుపాయాలు ఇక్కడున్నాయి. దాదాపు 20 వేల మంది పర్యటకులకు ఆతిథ్యం ఇచ్చేలా ఇక్కడ ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఈ ప్రాంతానికి రైలు, అంతర్జాతీయ కనెక్టివిటీ కూడా ఉంది.

కొంతకాలంగా రష్యాతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్న కిమ్ .. ఆ దేశానికి సైనిక సాయాన్ని అందించిన విషయం తెలిసిందే. తాజాగా అక్కడి పర్యటకులను భారీగా ఆకర్షించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో నూతనంగా నిర్మించిన రిసార్ట్ బీచ్‌ను కుటుంబ సమేతంగా పర్యటించిన కిమ్.. తాము ఇటీవల చేపట్టిన గొప్ప ప్రాజెక్టు అని కొనియాడారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా పలు టూరిజం జోన్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. ఈ రిసార్ట్ బీచ్ ప్రారంభ కార్యక్రమంలో రష్యన్ అధికారులు కూడా పాల్గొన్నారు.

కొవిడ్19 నేపథ్యంలో దేశ సరిహద్దులను మూసివేసిన ఉత్తర కొరియా .. సుదీర్ఘ కాలంపాటు ఆంక్షలు కొనసాగించింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత వీటిని తెరిచినప్పటికీ.. విదేశీ పర్యాటకంపై మాత్రం ఆంక్షలు కొనసాగించింది. 2024లో రష్యా సహా కొన్ని దేశాల నుంచి పరిమిత సంఖ్యలోనే పర్యటకులను అనుమతించింది. అంతకుముందు పశ్చిమ దేశాల నుంచి ఏటా వేల మంది పర్యటకులు వచ్చేవారని అంచనా.



# కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్



ఈకబురు,హైదరాబాద్:కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంలా మారిందని నిజామాబాద్ గడ్డపై తేల్చి చెప్పిన మీరు.. కేంద్రమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో చెప్పగలరా అని అమిత్‌షాను ప్రశ్నించారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీతో అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణ జరపడానికి ఏం అడ్డు వస్తుందో తెలంగాణ ప్రజలకు వివరించాలన్నారు.''ఢిల్లీలో కాంగ్రెస్‌తో భాజపా కుస్తీ.. తెలంగాణలో మాత్రం దోస్తీ అన్నట్లుగా సాగుతున్న కుమ్మక్కు రాజకీయాల వల్లే రేవంత్‌ను వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా? తెలంగాణ ప్రజల గొంతుకై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న భారాసను ఒంటరిగా ఎదుర్కోలేక.. రేవంత్‌ను భాజపా పావుగా వాడుకుంటున్న మాట వాస్తవం కాదా? గతంలో ప్రధాని మోదీ వచ్చినప్పుడు ఏకంగా రాహుల్‌రేవంత్ కలిసి ఆర్‌ఆర్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కానీ, దర్యాప్తునకు మాత్రం నేటికీ ఆదేశించలేదు. ప్రధానిగా మోదీ, కేంద్రమంత్రిగా మీరు తెలంగాణకు వచ్చి కేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్న కాంగ్రెస్ సీఎం అక్రమాలకు కేంద్రం అడ్డుకట్ట వేయలేదా? దేశంలో నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలక పాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్టకరం. 8 మంది ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా భాజపా చేస్తున్న అన్యాయన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉన్నారు.

ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పసు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి? సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా? పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నా.. నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలకు స్వస్తి పలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వగలరా? కేంద్రంలో అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడుగడుగునా తెలంగాణ వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న భాజపా తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు''అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ సిందూర్'..

## రక్షణ అధికారి వ్యాఖ్యల ఉద్దేశం అది కాదు: భారత ఎంబసీ వివరణ

ఈ కబురు: పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' పేరిట దాడులు చేసిన సంగతి తెలిసిందే. అయితే, తమకు 'ఆపరేషన్ సింధూర్' సమయంలో అడ్డంకులు ఎదురయ్యాయని.. దీని వల్ల కొన్ని విమానాలను కోల్పోవాల్సి వచ్చిందని భారత రక్షణ అధికారి కెప్టెన్ శివకుమార్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. వీటిపై అధికార భాజపా, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. జూన్ 10న ఇండోనేషియా వేదికగా జరిగిన సెమినార్ శివకుమార్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాజాగా జకార్తాలోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చింది. ''భారత రక్షణ అధికారి ఓ సెమినార్ ప్రెజెంటేషన్ సమయంలో చేసిన వ్యాఖ్యలను చూశాం. ఆయన చేసిన వ్యాఖ్యలు సందర్భోచితం కాదు. కొన్ని మీడియాల్లో వేరు చేసి ఉదహరించినట్లుగా ఉంది. ఆయన ఉద్దేశాన్ని తప్పుగా చిత్రీకరించినట్లు అనిపిస్తోంది. మన పొరుగున ఉన్న కొన్ని దేశాల మాదిరిగా కాకుండా.. భారత సాయుధ దళాలు పౌర రాజకీయ నాయకత్వంలో పని చేస్తాయని ఈ ప్రెజెంటేషన్ తెలియజేస్తోంది. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' లక్ష్యం పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే. పరిస్థితులు తీవ్రతరం కాకుండా ఉండేలా స్పందించడం జరిగింది'' అని భారత రాయబార కార్యాలయం పేర్కొంది.

# అద్దె విషయమై ఇంటి యజమానితో గొడవ



సీసీ కెమెరాలో రికార్డు అయిన గొడవ దృశ్యాలు

**కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న టిఫిన్ సెంటర్ యజమాని**

ఈకబురు, శేరిలింగంపల్లి : అద్దె విషయంలో భవన యజమానితో గొడవ పడ్డ ఓ టిఫిన్ సెంటర్ యజమాని మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ చేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రెండు రోజుల పాటు ఆసుపత్రిలో చికత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈసంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాపూర్ అయ్యప్పసొసైటీ 100 ఫీట్ రోడ్డులో సుధారాణి అనే మహిళకు చెందిన బిల్డింగ్‌లోని షెటర్‌ను అయ్యప్ప సొసైటీ సైబర్ రెసిడెన్సీలో నివాసం ఉంటున్న ఆదినారాయణ(52) టిఫిన్ సెంటర్ కోసం 2021లో అద్దెకు తీసుకొని లక్ష్మీ తులసి పేరిట టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. గత సంవత్సరన్నర నుండి ఆదినారాయణ అద్దె చెల్లించడం లేదు. ఆరు నెలల నుండి రెంట్ ఇవ్వండి లేదా టిఫిన్ సెంటర్ ఖాళీ చేయండి అంటూ బిల్డింగ్ యజమాని సుధారాణి టిఫిన్ సెంటర్ ఓనర్ నారాయణపై ఒత్తిడి తెచ్చింది. రెంట్ చెల్లించకుండా షాప్ ఖాళీ చేయకపోవడంతో బిల్డింగ్ యజమాని ఈ నెల 16వ తేదిన ఆదినారాయణపై మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. 18వ తేదిన తాము షాప్‌ను ఖాళీ చేయమని టిఫిన్ సెంటర్ యజమాని కుమారుడు భాను సివిల్ కోర్టులో కేసు వేసి ఆర్డర్ తెచ్చుకున్నాడు. కోర్టు నుండి ఆర్డర్ తెచ్చుకోవడంతో బిల్డింగ్ యజమాని అనుచరులు ఈ నెల 27న సాయంత్రం 5.30 గంటలకు టిఫిన్ సెంటర్ వద్దకు చేరుకొని అక్కడ ఉన్న కూర్చీలను ద్వంసం చేశారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న డబ్బులను లాక్కొని, అడ్డు వచ్చిన టిఫిన్ సెంటర్ యజమాని కుమారుడు, పనివారిపై చేయి చేసుకున్నారు. దీంతో మనస్థాపానికి గురైన ఆదినారాయణ అక్కడే ఉన్న కిరోసిన్‌ను ఒంటిమీద పోసుకొని నిప్పంటించుకున్నాడు. అప్రమత్తమైన కుటుంబసభ్యులు, స్థానికులు మంటల్లో చిక్కుకున్న ఆదినారాయణను కాపాడి మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. బిల్డింగ్ యజమాని సుధారాణి అనుచరులు వచ్చి తమ టిఫిన్ సెంటర్‌లోని వస్తువులను ధ్వంసం చేశారని, తమ వారిపై దాడి చేశారని ఆదినారాయణ భార్య తులసి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా... కాలిన గాయాలతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదినారాయణ ఆదివారం వేకువజామున 4.30 గంటలకు మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు బిల్డింగ్ యజమాని సుధారాణి, గంగారం యాదవ్‌తో పాటు మరికొందరిపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.


ఆత్మహత్య చేసుకున్న ఆదినారాయణ (ఫైల్)

# వడియరాజుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే గాంధీ


ఎమ్మెల్యే గాంధీని కలిసిన వడియరాజుల సంక్షేమ సంఘం సభ్యులు

**ఎమ్మెల్యేను కలిసిన నూతన కమిటీ సభ్యులు**

ఈకబురు, శేరిలింగంపల్లి : వడియరాజుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని తెలంగాణ పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీకి చెందిన వడియరాజులు సొసైటీ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ లో గల ఎమ్మెల్యే నివాసంలో వడియరాజులు సంఘం సభ్యులు గాంధీని కలువగా, నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే గాంధీ శాలవతో సన్మానించి, అభినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వడియరాజులు సొసైటీ సంఘానికి నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వడియరాజులు సొసైటీ సంఘం సభ్యులు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ వారు నివసిస్తున్న కాలనీలలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. వడియరాజులు సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఏ చిన్న సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన వడియరాజులు సొసైటీ సంఘం సభ్యులు ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ సమస్యలపై స్పందించాలని, సమిష్టిగా కలిసి సంఘం మరియు కాలనీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. వడియరాజులు సంఘాన్ని ఒక ఆదర్శవంతమైన సంఘంగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య వడియరాజులు సొసైటీ సంఘం ప్రెసిడెంట్ దుర్గారావు, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సెక్రెటరీ కొండల్ రావు, జాయింట్ సెక్రటరీ మధు, ట్రెజరర్ శ్రీనివాసులు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు బాలాజీ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్ అమ్ముల పొదిలో 'చీమల దండు'!



ఈ కబురు: రష్యాతో అలుపెరుగని యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్ తాజాగా.. మరో అస్త్రాన్ని తన అమ్ముల పొదిలో చేర్చింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన మురాఖా (చీమ) అనే చిన్నపాటి మానవరహిత రోబోను యుద్ధ కార్యకలాపాల్లో వినియోగించేందుకు ఆ దేశ రక్షణశాఖ అనుమతించింది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సైనికులకు సాయం చేసేందుకు వీటిని వినియోగించనున్నారు. శత్రు సైన్యం కాల్పులు జరిపేటప్పుడు, మందుపాతరలు ఉన్నట్లు అనుమానించిన ప్రాంతాల్లో వీటిని ముందువరుసలో నిలపనున్నారు. పరిమాణంలో చాలా చిన్నదిగా ఉన్నందున దీనికి 'చీమ' రోబో అని పేరుపెట్టారు. ఇది 500 కిలోల వరకు బరువును మోయగలదు. నిర్మాణ ఆకృతి కారణంగా శత్రు జామర్లకు కూడా దొరకదు. రష్యా అనుసరిస్తున్న అత్యాధునిక ఎలక్ట్రానిక్ యుద్ధ రీతులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మానవ రహిత గ్రౌండ్ వెహికల్స్ (యూజీవీ)లను అభివృద్ధి చేసేందుకు ఉక్రెయిన్ ఎప్పటి నుంచో ప్రయత్నాలు మొదలుపెట్టింది. రిమోట్ కంట్రోల్ ద్వారా ఆపరేట్ చేస్తూ.. ప్రమాదకర పరిస్థితుల్లోనూ శత్రుసైన్యంతో పోరాడేందుకు ఉక్రెయిన్ వీటిని అభివృద్ధి చేసింది. ఈ రోబోను తొలిసారిగా జనవరి 2024లో ఆవిష్కరించారు. సుమారు 350 కిలోల బరువు ఉంటుంది. ఒకసారి ఛార్జింగ్ పెడితే 15కి.మీ వరకు ప్రయాణించవచ్చు. అవసరం మేరకు ఇందులో ఒకట్రెండు లిథియం బ్యాటరీలను వినియోగిస్తారు.

మరోవైపు ఇటీవలే 'డాడ్జర్' అనే మరో యూజీవీ రోబోను కూడా మిలిటరీలో వినియోగించేందుకు ఉక్రెయిన్ అనుమతిచ్చింది. ఇది 250 కిలోల వరకు బరువుల్ని మోయగలదు. మందుగుండు సామగ్రిని, యుద్ధ పరికరాలను కీలక ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా దీని నిర్మాణాన్ని చేపట్టారు. రష్యాతో దీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో 2024 నుంచి రోబోటిక్ పరికరాల అభివృద్ధిని ఉక్రెయిన్ వేగవంతం చేసింది. యుద్ధ క్షేత్రంలో ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు వీలుగా రిమోట్ ద్వారా పని చేసే మానవ రహిత గ్రౌండ్ వెహికల్స్‌ని ఉత్పత్తి చేస్తోంది. ఇప్పటికే కృత్రిమమేధతో పని చేసే డ్రోన్ వ్యవస్థను కూడా వినియోగిస్తోంది. ఇప్పటి వరకు 80కిపైగా రోబోలను యుద్ధరంగంలోకి దించింది. ఈ ఏడాది పూర్తయ్యేనాటికి 15,000 రోబోలను యుద్ధక్షేత్రంలోకి దించుతామని ఉక్రెయిన్ రక్షణశాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# త్రిభాషా విధానం.. వెనక్కి తగ్గిన మహారాష్ట్ర సర్కారు



ఈ కబురు,ముంబయి: ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు పిల్లలందరికీ హిందీ విధిగా బోధించాలని ఇటీవల మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దీనిపై పెద్దఎత్తున విమర్శలు రావడంతో.. తాజాగా వెనక్కి తగ్గింది. త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ విధానంపై ఎలా ముందుకెళ్లాలి, దాన్ని ఎలా అమలు చేయాలనే దానిపై విద్యావేత్త నరేంద్ర జాదవ్ నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. "ఒకటో తరగతి నుంచి త్రిభాషా సూత్రాన్ని అమలు చేయడానికి సంబంధించి ఏప్రిల్, జూన్‌లలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ విధానం అమలుపై సిఫార్సులు చేసేందుకు డా.నరేంద్ర జాదవ్ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నాం" అని ముంబయిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం ఫడణవీస్ తెలిపారు. 1 నుంచి 12వ తరగతి వరకు ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని డా.రఘునాథ్ మషేల్కర్ కమిటీ చేసిన సిఫార్సులను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్ధవ్ ఠాక్రే అంగీకరించారని, దాని అమలుపై ఒక కమిటీని కూడా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రంలో భాగంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు హిందీ, ఇంగ్లీషు, ఒక స్థానిక భాషను నేర్చుకోవాలని కేంద్రం పేర్కొంది. ఈ విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. ద్విభాషా సూత్రానికే కట్టుబడి ఉంటామని, హిందీని బలవంతంగా రుద్దితే ఊరుకోబోమని డీఎంకే స్పష్టం చేస్తోంది. ఈ క్రమంలోనే.. ఇంగ్లీష్, మరాఠీ మీడియం పాఠశాలల్లో చదువుతున్న 15 తరగతుల విద్యార్థులకు హిందీని మూడో భాషగా తప్పనిసరి చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం తొలుత ఏప్రిల్ 16న ఉత్తర్వులు జారీ చేసింది.దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో.. హిందీని ఆప్షనల్‌గా మారుస్తూ సవరణ ఉత్తర్వు జారీ చేసింది. అయినా.. ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు కొనసాగాయి. ఈ క్రమంలో ప్రభుత్వంపై పోరాడేందుకు శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, 'మహారాష్ట్ర నవ నిర్మాణ్ సేన' (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రేలు ఏకం కానున్నారనే చర్చ మొదలైంది. ఈ పరిణామాల నడుమ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దీంతో వచ్చే నెల 5న శివసేన యూబీటీ, ఎంఎన్ఎస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించాలనుకున్న నిరసనను రద్దు చేస్తున్నట్లు సంజయ్ రౌత్ ప్రకటించారు.

# డీల్ కుదరాలంటే.. ఖమేనీని ట్రంప్ మర్యాదగా సంబోధించాలి: ఇరాన్



ఈ కబురు: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్ యెండల లక్ష్మీనారాయణ ఎన్నిక ప్రకటన విడుదల చేశారు. అధ్యక్ష స్థానానికి పోటీ చేయాలనుకునేవారు సోమవారం నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. ఈ మేరకు పార్టీ పెద్దలు ఎన్నిక ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో 119 అభ్యర్థులు నామినేషన్ వేస్తే... విత్‌డ్రాకు కూడా అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియంతా నామమాత్రమేనని పార్టీ నేతలు అంటున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం ఇప్పటికే పలువురు ఢిల్లీ పెద్దలను కలిసి అవకాశం కల్పించాలంటూ ఎవరికి వారు ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం క్షేత్రస్థాయి నాయకత్వంతో సమాలోచనలు చేసి అభిప్రాయాలను సైతం స్వీకరించినట్టు తెలిసింది. అధ్యక్ష ఎన్నిక రిటర్నింగ్ అధికారిగా కేంద్ర మంత్రి



మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, 38 జిల్లా శాఖల అధ్యక్షులు, 17 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సమీపంలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, సంస్థాగత ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తివారి తదితరులు పార్టీ రాష్ట్ర నాయ కత్వానికి దిశానిర్దేశం చేశారు. అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే..అందరి సమ్మతితో ఎన్నిక జరిపే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే సోమవారం నాటి నామినేషన్ల ప్రక్రియలో అందరి సమ్మతితో ఒక అభ్యర్థి మాత్రమే నామినేషన్ దాఖలు చేసేలా క్షేత్రస్థాయి నాయకత్వంతో సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తోంది. నామినేషన్ వేసిన కొన్ని గంటల వ్యవధిలోనే నామినేషన్ పరిశీలన నిర్వహిస్తారు. ఒకరికంటే ఎక్కువ మంది శోభా కరంద్లాజే వ్యవహరిస్తారు.

నామినేషన్ల స్వీకరణ రాష్ట్ర కార్యాలయంలోనే

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు సోమవారం నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అదేరోజు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు పరిశీలన, ఉపసంహరణకు అవకాశం కల్పించారు. జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక, ప్రకటన ఉంటుంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పోటీలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నాయి. ఈసారి అధ్యక్ష స్థానాన్ని బీసీకే ఇస్తారనే ప్రచారం పార్టీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ క్రమంలో ఈటల బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో ఆయనకు అవకాశం ఎక్కువగా ఉంటుందనే ప్రచారముంది.

# రామగుండం నుంచి ప్రపంచ వేదికకు..
# వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ప్రసంగించిన రాహుల్ అత్తులూరి




**హైదరాబాద్:** టెక్ విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న నెక్స్ట్ వేవ్, ఎన్ఐఏటి సహవ్యవస్థాపకుడు, సీఈఓ రాహుల్ అత్తులూరికి అరుదైన గౌరవం లభించింది. చైనా లోని టియాన్జిన్‌లో జరిగిన 'ఆన్యువల్ మీటింగ్ ఆఫ్ ది న్యూ చాంపియన్స్'కి రాహుల్‌ని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఆహ్వానించింది. ఈ మీటింగ్‌ని సమ్మర్ దావోస్ అని కూడా అంటారు. అధునాతన టెక్నాలిజీలతో వేగంగా మారిపోతున్న జాబ్ మార్కెట్‌లో, ముఖ్యంగా ఏజెంటిక్ ఏఐ వల్ల ఎంట్రీలెవల్ ఉద్యోగాలపై పడుతున్న ప్రభావం గురించి, యువతకు కొత్త అవకాశాలు ఎలా సృష్టించాలనే విషయంపై ఆయన ప్రసంగించారు.

తెలంగాణలోని రామగుండానికి చెందిన రాహుల్ అత్తులూరి, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్‌లో చదివారు. ఇప్పుడు దేశ విద్యా రంగాన్ని టెక్నాలజీతో మెరుగుపరుస్తున్న ప్రముఖ నాయకులలో ఒకరిగా ఎదిగారు. ఎంతో మంది తెలుగు రాష్ట్రాల యువతకు ప్రేరణగా నిలిచారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అనే సంస్థ స్విట్జర్లాండ్‌లోని కోలోగ్నీ వేదికగా ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రపంచాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కృషి చేస్తుంది. ఈ వేదికలో జరిగే వార్షిక సమావేశానికి ప్రపంచ నేతలు, ప్రముఖ కంపెనీల సీఈఓలు, పాలసీ రూపకర్తలు, పరిశోధకులు హాజరవుతారు. ప్రపంచ ప్రాంతీయ, పరిశ్రమల అజెండాలపై చర్చలు జరుగుతాయి. మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ, బిల్ గేట్స్, డోనాల్డ్ ట్రంప్, సత్య నాదెళ్ల, సుందర్ పిచై, ఎలాన్ మస్క్ లాంటి అగ్ర నాయకులు గతంలో ఈ వేదికపై ప్రసంగించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ కార్యక్రమాలలో ప్రభుత్వాల మంత్రులు, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల లు కూడా పాల్గొంటుంటారు.

"కెరీర్ పాత్వేస్ రీవైర్డ్" సెషన్‌లో రాహుల్ అత్తులూరి మాట్లాడుతూ, "భారతదేశ జనాభాలో 60 శాతం మంది యువతే. ఇది రెండు వైపులా పదును ఉన్న ఖడ్గం లాంటిది. వీరి ప్రతిభను చక్కటి మార్గంలో మలిచితే, ఇది ఒక పెద్ద వరం. లేదా అవకాశాన్ని వదిలేసినట్లైతే ఒక పెద్ద భారంగా మారుతుంది." అని రాహుల్ పేర్కొన్నారు. "టెక్నాలజీ మార్పుల ప్రభావం ఎప్పుడూ జే అక్షర రూపంలో ఉండే కర్వ్ లాగా ఉంటుంది. ప్రస్తుతం ఉద్యోగాలు కోల్పోతున్న దశలో ఉన్నాం. చాలా కంపెనీలు హైరింగ్‌ను ఆపేసాయి. కస్టమర్ సపోర్ట్ వంటి ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి, ఏఐతో పనులు వేగంగా చేసుకుంటున్నాయి," అని రాహుల్ అన్నారు.

అయితే ఇవన్నీ తాత్కాలికంగా జరిగే మార్పులేనని రాహుల్ స్పష్టం చేస్తూ, "మూడు నుంచి ఐదు సంవత్సరాల్లో ఏఐ స్కిల్స్ ఉన్న వారి కోసం ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుంది. జనరేటివ్ ఏఐ వల్ల భారీ స్థాయిలో అవకాశాలు వస్తాయి. దానికి భారత్ సిద్ధంగా ఉండాలి. ఏజెంటిక్ ఏఐ వల్ల ఎంట్రీ లెవెల్ పనులు వేగంగా ఆటోమేట్ అవుతున్నాయి. దీని ఫలితంగా, సంప్రదాయ ఉద్యోగ మార్గాలు మారిపోతున్నాయి. ఇలాంటి సమయంలో పరిశ్రమలు, విద్యా సంస్థలు కలసి పని చేయడం చాలా కీలకం. డిగ్రీలతో పాటు స్కిల్స్‌కి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. స్కిల్ క్రెడెన్షియల్స్‌పై మరింత దృష్టి పెట్టాలి' అని అన్నారు. అలాగే, విద్యలో ఏఐ పాత్ర గురించి మాట్లాడుతూ, "విద్యార్థులు ఏఐని ఏఐ సహాయంతోనే నేర్చుకోవాలి. కంపెనీలు తమకు కావలసిన నైపుణ్యాలను స్పష్టంగా వెల్లడించాలి. ఇలా చెయ్యడంతో, విద్యార్థులు రాబోయే ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా తయారవుతారు" అని అన్నారు భారత ప్రభుత్వం, తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి.. యువతకు ఏఐ యుగానికి అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు విస్తృతమైన చర్యలు చేపడుతున్నట్లు రాహుల్ అత్తులూరి వివరించారు. అలానే యువత కేవలం ఏఐ స్కిల్స్ మాత్రమే కాదు, మానవతా విలువలతో కూడిన నైపుణ్యాలు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్చుకోవడం అవసరం అన్నారు. అలాగే, ఏఐలో ప్రావీణ్యం సాధించి పరిశ్రమలో విలువైన వ్యక్తులుగా ఎదగాలి అని వివరించారు. "ప్రస్తుతం ఉన్న డిజిటల్ డివైడ్‌ను నివారించాలంటే, విద్యలో ప్రారంభ దశ నుంచే విద్యార్థులకు ఏఐ టూల్స్ అందుబాటులో ఉండాలి.

ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందరికీ చేరువలో ఉండాలి. ప్రత్యేకంగా, నోకోడ్ లేదా లోకోడ్ టూల్స్‌తో విద్యార్థులు కొత్త ప్రాజెక్టులు బిల్డ్ చెయ్యాలి, ఏఐ ఏజెంట్లను ఉపయోగించాలి. ఇలా నేర్చుకోవడం వల్ల ఇండస్ట్రీలోకి ప్రవేశించే సమయానికి చక్కటి స్కిల్స్ తో సిద్ధంగా ఉంటారు." అని రాహుల్ అత్తులూరి అన్నారు. 2024లో నెక్స్ట్ వేవ్‌ను వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ టెక్నాలజీ పయనీర్‌గా గుర్తించింది. ఈ గౌరవం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేవలం 100 సంస్థలకు మాత్రమే దక్కుతుంది. గతంలో గూగుల్, స్పోటిఫై, ఎయిర్ బీఎన్‌బీ, ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్) లాంటి సంస్థలు. ఇదే గుర్తింపు పొందాయి. తర్వాత అవన్నీ ప్రపంచాన్ని మార్చిన టెక్ కంపెనీలుగా నిలిచాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మర్ దావోస్‌లో రాహుల్ అత్తులూరి పాల్గొనడం నెక్స్ట్ వేవ్‌కి కీలక మైలురాయిగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థ గుర్తింపు పొందుతోంది. ఏఐ ఆధారితంగా, స్థానిక భాషల్లో నేర్చుకునేలా రూపొందించిన నెక్స్ట్ వేవ్ లెర్నింగ్ ప్లాట్‌ఫారం వినూత్న విధానం అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంటోంది.



# అనంత్ అంబానీ వార్షిక వేతనం రూ.1020 కోట్లు..?

బిలియనీర్ ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ఇటీవల రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. మే 1న బాధ్యతలు చేపట్టిన ఆయన.. అయిదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ఆయన జీతభత్యాలకు సంబంధించిన వివరాలు బయటకు వచ్చాయి. షేర్‌హోల్డర్ నోటీసు ప్రకారం.. ఆయన రూ.1020 కోట్ల వార్షిక వేతనం అందుకోనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా కంపెనీ లాభాలపై కమీషన్ సహా అనేక ప్రోత్సాహకాలు లభించనున్నాయి.వారసత్వ ప్రణాళికలో భాగంగా 2023లో ముకేశ్ అంబానీ తన ముగ్గురు పిల్లలు ఈశా, ఆకాశ్, అనంత్‌లను ఆర్ఐఎల్ బోర్డులో నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా చేర్చుకున్నారు. నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా ముగ్గురికీ ఎటువంటి వేతనం లభించదు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో సమావేశాలకు హాజరైనందుకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున సిట్టింగ్ ఫీజుతోపాటు కంపెనీ లాభంపై కమీషన్ రూపంలో రూ.97 లక్షల చొప్పున చెల్లించారు. ఈ క్రమంలోనే 2025 ఏప్రిల్‌లో అనంత్ అంబానీ నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నుంచి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

“జీతభత్యాలు తదితరాలు కలుపుకొని అనంత్ అంబానీ ఏటా రూ.10 రూ.20 కోట్ల వరకు అందుకోనున్నారు. వసతి, ప్రయాణం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ తోపాటు సంస్థ కల్పించే భద్రత సదుపాయాలు వంటివి లభిస్తాయి. జీతభత్యాలకు అదనంగా.. నికర లాభాల ఆధారంగా పారితోషికం పొందుతారు” అని రిలయన్స్ సంస్థ తన నోటీసులో తెలిపింది. ఇదిలా ఉండగా.. అనంత్ అంబానీ బ్రౌన్ విశ్వవిద్యాలయం నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. సంస్థ ఇంధన వ్యాపారాలను చూసుకుంటున్నారు. ముకేశ్ వారసుల్లో రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియామకమైన తొలి వ్యక్తి ఆయనే.

# నికర ఇంధన ఎగుమతిదారుగా భారత్

**ఆరేళ్లలో సాధిస్తామన్న కేంద్ర మంత్రి గడ్కరీ**

**9 శాతానికి తగ్గనున్న లాజిస్టిక్స్ వ్యయాలు**



**న్యూఢిల్లీ:** భారత్ ప్రస్తుతం నికర ఇంధన దిగుమతిదారుగా ఉండగా, వచ్చే ఆరేళ్లలో నికర ఎగుమతిదారుగా అవతరిస్తుందని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైడ్రోజన్‌ను భవిష్యత్ ఇంధనంగా పేర్కొన్నారు. ఇథనాల్, బయోడీజిల్ తదితర బయో ఇంధనాలు, హైడ్రోజన్‌తోపాటు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. పర్యావరణ అనుకూల ఇంధనాలకు మారడం వల్ల కాలుష్యం తగ్గుతుందని, లాజిస్టిక్స్ వ్యయాలు కూడా దిగొస్తాయని మంత్రి చెప్పారు.

అదే సమయంలో కొత్త రహదారుల నిర్మాణం వల్ల ఇంధన వ్యయాలు, లాజిస్టిక్స్ (రవాణా) వ్యయాలు ఈ ఏడాది చివరికి 9 శాతానికి దిగిరానున్నట్టు తెలిపారు. దేశంలో లాజిస్టిక్స్ వ్యయాలు ఆరు శాతం మేర తగ్గాయన్న ఒక సర్వే ఫలితాలను ప్రస్తావించారు. “నేడు చైనాలో లాజిస్టిక్స్ వ్యయాలు జీడీపీలో 8 శాతంగా ఉన్నాయి. అమెరికాలో, ఐరోపా దేశాల్లో 12 శాతం మేర ఉన్నాయి. అదే భారత్‌లో 16 శాతంగా ఉన్నాయి”అని మంత్రి గడ్కరీ వెల్లడించారు. ఆర్థికంగా లాభసాటి అయిన బయో ఇంధనాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని గుర్తు చేస్తూ.. ఎగుమతులను పెంచుకోవడం కోసం రవాణా వ్యయాలను తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# బ్యాటరీ ఆదా కోసం ఈ టిప్స్ పాటిస్తున్నారా? తప్పులో కాలేసినట్లే!




కాలక్రమంలో స్మార్ట్‌ఫోన్లలో ఎన్నో మార్పులొచ్చాయి. కెమెరా పనితీరు మెరుగైంది. బ్యాటరీ సామర్థ్యం పెరిగి ఫాస్ట్ ఛార్జింగ్ అందుబాటులోకి వచ్చింది. వేగం అనేక రెట్లు పెరిగింది. ఇన్ని మార్పులొచ్చినా సగటు స్మార్ట్‌ఫోన్ యూజర్ తాపత్రయమంతా బ్యాటరీ సేవింగ్ గురించే. బ్యాటరీని ఆదా చేయడానికి కొందరైతే చేయని ప్రయత్నం ఉండదు. ఈ క్రమంలో అప్పుడెప్పుడో వాడిన ఫోన్ల మాదిరిగా ఇప్పటి ఫోన్లకు అవే టిప్స్‌ను పాటిస్తుంటారు. ఇవి బ్యాటరీని ఏమాత్రం ఆదా చేయవని చెప్తున్నారు టెక్ నిపుణులు. అలా, నేటితరం స్మార్ట్‌ఫోన్లకు సరిపోని ఆ బ్యాటరీ సేవింగ్ టిప్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం..

**యాప్స్ క్లియర్**

ఫోన్‌లో యాప్స్ ఓపెన్ చేసి అలానే ఉంచేస్తే అవి బ్యాగ్రౌండ్‌లో రన్ అయ్యి ఎక్కువ బ్యాటరీని ఖర్చు చేస్తాయనేది ఒకప్పటి మాట. మోడరన్ ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో బ్యాగ్రౌండ్ రన్ అయ్యే యాప్స్ ఆటోమేటిక్‌గా పాజ్ అవుతాయి. ఒకవేళ మీరే పదే పదే యాప్స్‌ను క్లియర్ చేయడం వల్ల అవి ర్యామ్ మెమొరీ నుంచి తొలగిపోయి.. మళ్లీ ఓపెన్ చేసేటప్పుడు మరింత బ్యాటరీని ఖర్చు చేస్తాయి.

**ఓవర్ ఛార్జింగ్‌తో చేటా?**

స్మార్ట్‌ఫోన్‌ను ఎక్కువసేపు ఛార్జింగ్ చేయడం వల్ల బ్యాటరీ వేడెక్కి దాని జీవితకాలం తగ్గిపోతుందనేది మరో వాదన. నేడు అన్ని స్మార్ట్‌ఫోన్ కంపెనీలూ ఆధునిక టెక్నాలజీని అనురిస్తున్నాయి. ఓవర్ ఛార్జింగ్ కాకుండా నిలువరిస్తున్నాయి. ఇప్పటి స్మార్ట్‌ఫోన్లు నూరు శాతం ఛార్జింగ్‌ను చేరుకునేటప్పుడు స్లోగా ఛార్జ్ అవ్వడాన్ని గమనించొచ్చు.

**బ్యాటరీ జీరో చేయాలా?**

బ్యాటరీ జీరో చేయకుండా మళ్లీ ఛార్జింగ్ చేయడం వల్ల దాని సామర్థ్యం తగ్గిపోతుందనే వాదన ఒకప్పుడు ఉండేది. నికెల్‌కాడ్మియం బ్యాటరీల్లో ఈ సమస్య ఉండేది. బ్యాటరీ పూర్తిగా డిశ్చార్జ్ అవ్వకుండా (0%) చేయకుండా పదేపదే పాక్షికంగా ఛార్జ్ చేయడం వల్ల ‘మెమొరీ ఎఫెక్ట్’ కారణంగా అవి తమ పూర్తి సామర్థ్యాన్ని వినియోగంచలేకపోయేవి. ఇప్పుడొస్తున్న లిథియం అయాన్ బ్యాటరీల్లో ఆ సమస్య లేదు. మీ ఫోన్ బ్యాటరీని ఎప్పుడు కావాలంటే అప్పుడు ఛార్జ్ చేసుకోవచ్చు.


**మరేం చేయాలి?**

ఆధునిక స్మార్ట్‌ఫోన్లలో బ్యాటరీ సేవ్ చేయాలంటే స్క్రీన్ బ్రైట్‌నెస్ తగ్గించడం లేదా ఆటో బ్రైట్‌నెస్




వినియోగించడం ఉత్తమం. డార్క్ మోడ్ లేదా డార్క్ థీమ్‌ను ఆన్ చేసుకోండి. 5G/4G డేటాను అవసరం లేనప్పుడు 2G/3Gకి మార్చండి. అనవసర యాప్‌ల నోటిఫికేషన్స్, వైబ్రేషన్, హాప్టిక్ ఫీడ్‌బ్యాక్ వంటివి ఆఫ్ చేయండి. ఛార్జింగ్ శాతం తగ్గినప్పుడు బ్యాటరీ సేవర్, లోపవర్ మోడ్ను వినియోగించండి. వాటివల్ల సీపీయూ పనితీరు తగ్గి బ్యాటరీ ఎక్కువసేపు వస్తుంది. ఫోన్ సాఫ్ట్‌వేర్, యాప్‌లను అప్‌డేట్ చేడమూ ముఖ్యమే. స్మార్ట్‌ఫోన్‌ను అప్పుడప్పుడు రీస్టార్ట్ చేయడం వల్ల ఫోన్ పనితీరు కూడా బాగుంటుంది.

# బంగారం భారీ రేట్లు.. డిమాండ్‌లో మార్పులు






బంగారం రేట్లు భారీ స్థాయిలో పెరిగిన నేపథ్యంలో వివిధ సెగ్మెంట్లలో డిమాండ్‌లో మార్పులు కనిపించవచ్చని బ్రాండెడ్ ఆభరణాల తయారీ దిగ్గజం టైటాన్ తమ 2024-25 వార్షిక నివేదికలో పేర్కొంది. భౌగోళిక-రాజకీయ అంశాలు, స్థూల ఆర్థిక అనిశ్చితుల వల్ల పసిడి రేట్లు అధిక స్థాయిలోనే కొనసాగవచ్చని వివరించింది.

రిటైల్ విస్తరణ, కొత్త కలెక్షన్లు, మార్కెటింగ్‌పై మరింతగా పెట్టుబడులు పెట్టడం ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రాధాన్యతనివ్వడాన్ని కొనసాగిస్తామని టైటాన్ పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంలో పసిడి రేట్లు భారీ స్థాయిలో ఉన్నప్పటికీ జ్యువెలరీ డివిజన్ ఆరోగ్యకరంగా 20 శాతం, సేమ్-స్టోర్ అమ్మకాల వృద్ధి 14 శాతం మేర నమోదైందని వివరించింది. తనిష్క్ సబ్-బ్రాండ్ అయిన మీయా రూ. 1,000 కోట్ల మార్కును దాటగా, క్యారట్‌లెన్ విభాగం ఆదాయం 30 శాతం పెరిగిందని పేర్కొంది.

# ఈ కంపెనీ ఫ్రిజ్‌లు, వాషింగ్‌మెషీన్లు ఇక ఉండవ్..

జపాన్‌కు చెందిన ప్రముఖ అప్లయెన్సెస్ అండ్ కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ పానాసోనిక్ నుంచి ఫ్రిజ్‌లు, వాషింగ్‌మెషీన్లు ఇక రావు. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా భారతదేశంలోని రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్ విభాగాల నుండి పానాసోనిక్ నిష్క్రమించింది. ఈ సెగ్మెంట్లు రెండూ భారత్‌లో పానాసోనిక్‌కు నష్టాల్లో ఉన్న వ్యాపారాలు. ఇక్కడ మార్కెట్లో స్థానం సంపాదించడానికి కష్టపడుతున్నాయి. మార్కెట్ రీసెర్చ్ సంస్థ జీఎఫ్‌కే గణాంకాల ప్రకారం.. రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్ విభాగాలలో పానాసోనిక్ చాలా తక్కువ మార్కెట్ వాటాను కలిగి ఉంది. వాషింగ్ మెషీన్లలో దీని వాటా 1.8 శాతం, రిఫ్రిజిరేటర్లలో 0.8 శాతంగా ఉంది. ఈ రెండు సెగ్మెంట్లలో పానాసోనిక్ గత ఆరేళ్లుగా అమ్మకాల్లో నష్టాలను చవిచూస్తోంది. రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషీన్ విభాగాల నుండి నిష్క్రమిస్తున్నప్పటికీ డీలర్ల వద్ద ఇప్పటికే ఉన్న ఆయా ఉపకరణాల అమ్మకాలకు సహకరిస్తామని, విడిభాగాలు, వారంటీ కవరేజీతో సహా పూర్తి కస్టమర్ సేవను అందిస్తూనే ఉంటామని పానాసోనిక్ తెలిపింది. స్తబ్దత నుంచి బయటపడేందుకు, భవిష్యత్తులో బలమైన, పునరుద్ధరించిన వృద్ధి కోసం పానాసోనిక్ గ్రూప్‌ను నిలబెట్టడానికి ప్రపంచవ్యాప్తంగా నష్టాల్లో ఉన్న వ్యాపారాల నుంచి నిష్క్రమించాలని యోచిస్తున్నట్లు ఈ ఏడాది మేలో పానాసోనిక్ గ్రూప్ సీఈఓ యుకీ కుసుమి తెలిపారు. 2025 ఆర్థిక సంవత్సరంలో పానాసోనిక్ ఇండియా ఆదాయం సుమారు రూ .11,500 కోట్లు.







## నిన్ను కొట్టను, తిట్టను.. ఒక్కసారి వచ్చి కలువు: లారెన్స్

**హైదరాబాద్:** 'విక్రమార్కుడు'లో బాలనటుడిగా కనిపించి ప్రేక్షకులను అలరించాడు రవి రాథోడ్ . సెట్ వర్క్స్ చేస్తూ జీవితాన్ని గడుపుతున్న అతడు గతంలో ఓ ఇంటర్వ్యూలో రాఘవ లారెన్స్ గురించి మాట్లాడాడు. దీనిపై తాజాగా లారెన్స్ స్పందించారు ''ఈ వీడియో చూసి నా హృదయం తరుక్కుపోయింది. 'మాస్' సినిమా షూటింగ్‌లో తనని కలిశాను. అప్పట్లో ఓ స్కూల్‌లో చేర్పించాను. కాకపోతే ఏడాది తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయాడని చెప్పారు. అతడిని కలిసేందుకు ఎంతో ప్రయత్నించా. ఇన్నేళ్ల తర్వాత అతడిని చూస్తుంటే భావోద్వేగంగా ఉంది. అలా, చెప్పకుండా వెళ్లిపోయినందుకు నేను కోప్పడతానేమోనని భయపడుతున్నట్లు ఇంటర్వ్యూలో చెప్పాడు. నిజం చెప్పాలంటే, నిన్ను కొట్టను, తిట్టను. కేవలం ఒక్కసారి చూడాలని మాత్రం ఉంది. దయచేసి నన్ను వచ్చి కలువు. నీకోసం ఎదురుచూస్తుంటా'' అని లారెన్స్ పేర్కొన్నారు.

రవి రాథోడ్ బాల నటుడిగా 50కి పైగా చిత్రాల్లో నటించాడు. 'విక్రమార్కుడు'లో ఓ సరదా సీక్వెన్స్‌లో కనిపించి ప్రేక్షకులను అలరించాడు. అవకాశాల వేటలో తాను అలసిపోయానని.. అందుకే సెట్ వర్క్స్ చేస్తున్నానని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. కొన్నేళ్ల క్రితం తల్లిదండ్రులు మృతి చెందారని.. స్నేహితులతో కలిసి ఉంటున్నానన్నాడు. అనంతరం రాఘవా లారెన్స్ గురించి చెబుతూ.. ఆయన తనని దత్తత తీసుకున్నారని.. ఓ స్కూల్‌లో జాయిన్ చేయించారన్నాడు. కాకపోతే తాను ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేదన్నాడు. సెలవుల సమయంలో హాస్టల్ నుంచి పారిపోయానని.. ఆతర్వాత అక్కడికి వెళ్లలేదన్నాడు.

## 'కాంటా లగా' ఫేమ్ షఫాలీ మృతి.. కారణమిదేనా..?

'కాంటా లగా' సాంగ్ ఫేమ్, నటి షఫాలీ జరివాలా (42) ఆకస్మిక మరణం చిత్ర పరిశ్రమను, ఆమె అభిమానులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆమె కార్డియాక్ అరెస్ట్‌తో మరణించినట్లు తొలుత వార్తలు వచ్చినప్పటికీ ముంబయి పోలీసులు మాత్రం ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. ఈనేపథ్యంలో ఆమె మృతికి గల కారణాలపై పలు కథనాలు నెట్టింట వైరల్‌గా మారాయి. అందంపై ఉన్న ఇష్టమే ఆమె ప్రాణం తీసిందని పలువురు అంటున్నారు.

షఫాలీ కొంతకాలంగా యాంటీ ఏజింగ్ చికిత్స తీసుకుంటున్నారని సమాచారం. శుక్రవారం ఉదయం ఇంట్లో పూజా కార్యక్రమాలు జరగడంతో ఆమె ఉదయం నుంచి ఉపవాసం ఉన్నారని.. ఖాళీ కడుపుతోనే యాంటీ ఏజింగ్‌కు సంబంధించిన ఇంజెక్షన్లు, ఔషధాలు తీసుకోవడంతో కార్డియాక్ అరెస్టై ఉంటారని మీడియాలో వార్తలు వస్తున్నాయి.

శుక్రవారం రాత్రి షఫాలీ అస్వస్థతకు గురవడంతో ఆమె భర్త పరాగ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కార్డియాక్ అరెస్టుతో ఆమె మృతిచెందినట్లు తొలుత వార్తలు వచ్చినప్పటికీ.. కుటుంబసభ్యులు దాన్ని ధ్రువీకరించలేదు. "శుక్రవారం రాత్రి 11.15 గంటలకు ఆమెను ఆసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయింది" అని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

2002లో వచ్చిన 'కాంటా లగా' రీమిక్స్ సాంగ్‌తో కుర్రకారు మదిని దోచిన షఫాలీ జరివాలా ఒక్కసారిగా ఫేమస్ అయ్యారు. దీంతో అంతటా 'కాంటా లగా గర్ల్'గా గుర్తింపు తెచ్చుకున్నారు. సల్మాన్ ఖాన్ సినిమా 'ముజ్సే షాదీ కరోగీ', పునీత్ రాజ్‌కుమార్‌తో 'హుడుగారు'లో ఆమె అవకాశాలు దక్కించుకున్నారు. అనంతరం షఫాలీ పలు టీవీ రియాలిటీ షోలలో మెరిశారు. హిందీ బిగ్‌బాస్ 13లోకి సైతం ఎంట్రీ ఇచ్చారు. తొలుత గాయకుడు హర్మీత్ సింగ్‌ను ఆమె పెళ్లి చేసుకున్నారు. కొంతకాలానికే వీరు విడిపోయారు. అనంతరం నటుడు పరాగ్ త్యాగీని వివాహమాడారు.







## భారతీయ చిత్రపరిశ్రమ గర్వపడే విషయం.. కమల్‌హాసన్‌పై పవన్ ప్రశంసలు

**హైదరాబాద్:** అగ్ర కథానాయకుడు కమల్‌హాసన్ కు ఆస్కార్ అకాడమీలో చోటు దక్కడంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ఆరు దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమకు ఆయన అందిస్తోన్న సేవలను కొనియాడారు.

''ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీలో సభ్యుడిగా పద్మభూషణ్ కమల్‌హాసన్ ఎంపిక కావడం భారతీయ చిత్ర పరిశ్రమ గర్వించదగ్గ విషయం. ఆరు దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో నటుడిగానే కాకుండా కథకుడిగా, దర్శకుడిగా భారతీయ, ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేశారు. సినిమా మేకింగ్‌పై ఆయనకు ఉన్న కమాండ్ ఎంతో స్ఫూర్తిదాయకం. ప్రపంచ సినిమాకు మరెన్నో సంవత్సరాల పాటు ఆయన విలువైన సేవలు అందించాలని కోరుకుంటున్నా'' అని పవన్‌కల్యాణ్ రాసుకొచ్చారు.

ఈ ఏడాది ఆస్కార్ అకాడమీలో చోటు కల్పించిన వారి జాబితాను ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ ఇటీవల విడుదల చేసింది . ఇందులో భారత్ నుంచి కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానాలతో పాటు దర్శకురాలు పాయల్ కపాడియా, భారతీయ ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా ఉన్నారు. ఆస్కార్‌కు నామినేట్ అయ్యే చిత్రాల్లో ఫైనల్ ఎంపిక ప్రక్రియలో వీరికి ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది కొత్తగా 534 మంది సభ్యులను ఆహ్వానించినట్లు అకాడమీ తెలిపింది. ప్రతిభావంతులైన వీరికి అకాడమీలో చోటు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంది.


## వెకేషన్‌లో సూర్య జ్యోతిక.. వీడియో వైరల్

సినిమాల నుంచి ఏమాత్రం విరామం దొరికినా ఫ్యామిలీతో సమయం గడపటానికి ఇష్టపడుతుంటారు నటుడు సూర్య . తాజాగా ఆయన తన సతీమణి, నటి జ్యోతిక తో కలిసి వెకేషన్‌కు వెళ్లారు. తూర్పు ఆఫ్రికాలోని సీషెల్స్‌కు ఈ జంట విహార యాత్రకు వెళ్లింది. సముద్రం, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ వీరిద్దరూ సేదతీరారు. దీనికి సంబంధించిన ఒక స్పెషల్ వీడియోను జ్యోతిక ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. 'స్వర్గంలో మరో రోజు మనిద్దరం' అని ఆమె క్యాప్షన్ జత చేశారు. ఈ వీడియో వైరల్‌గా మారింది

కెరీర్ పరంగా సరైన విజయం కోసం ఎదురుచూస్తున్నారు నటుడు సూర్య. 'కంగువా', 'రెట్రో' మిశ్రమ స్పందనలకే పరిమితం కావడంతో.. ప్రస్తుతం ఆయన దృష్టి కొత్త ప్రాజెక్టుల పైనే ఉంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్య దేవర నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. మమితా బైజు కథానాయిక. ఇది పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రం అని.. ఇందులో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయని దర్శకుడు అన్నారు. 'గజిని'లో సంజయ్ రామస్వామి పాత్రకు సంబంధించిన షేడ్స్ ఈసినిమాలో హీరో పాత్రకు ఉంటాయని తెలిపారు. దీనితోపాటు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో 'కరుప్పు'లో సూర్య నటిస్తున్నారు.




## అండర్ వరల్డ్ నుంచి బెదిరింపులు.. ఎంతో భయపడ్డా: ఆమిర్ ఖాన్



తాను నటించిన 'ఖయామత్ సే ఖయామత్ తక్' విజయం అనంతరం అండర్ వరల్డ్ నుంచి తనకు ఆహ్వానం అందిందని బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ తెలిపారు. అంతేకాకుండా తాను పరోక్షంగా బెదిరింపులు కూడా ఎదుర్కొన్నానని చెప్పారు. ఆ సమయంలో ఎంతో భయపడ్డానన్నారు. ''1990ల్లో అండర్ వరల్డ్ నుంచి ఆహ్వానం అందింది. దుబాయ్ వేదికగా నిర్వహించనున్న పార్టీలో పాల్గొనమన్నారు. అండర్ వరల్డ్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు నా ఇంటికి కూడా వచ్చారు. వాళ్లు ఎవరు? నన్ను ఎవరు పిలిచారు? అనే విషయాలను ఇప్పుడు చెప్పాలనుకోవడం లేదు. పార్టీకి నన్ను తీసుకువెళ్లడానికి వాళ్లెంతో ప్రయత్నించారు.

ఎంత డబ్బు కావాలన్నా ఇస్తామన్నారు. ఏం కావాలన్నా చేసి పెడతామన్నారు. ఎందుకంటే, నేను ఆ కార్యక్రమంలో పాల్గొంటానని వారు అప్పటికే ప్రకటించేశారు. కాబట్టి అది తమ పరువుకు సంబంధించిన విషయమన్నారు. నేను మాత్రం వాళ్ల మాటలకు ఏమాత్రం తలొగ్గలేదు. కావాలంటే కాళ్లు, చేతులు కట్టేసి బలవంతంగా తీసుకువెళ్లండి. అక్కడికి రావడం నాకే మాత్రం ఇష్టం లేదని చెప్పా. ఆ తర్వాత వాళ్లెప్పుడు నన్ను సంప్రదించలేదు. నా జోలికి రాలేదు. కానీ సమయంలో నేనెంతో భయపడ్డా. 'వాళ్లతో మనకెందుకు? వాళ్లు చాలా పవర్‌ఫుల్' అని నా తల్లిదండ్రులు కూడా కంగారుపడ్డారు. నేను నా కంటే కూడా నా భార్యాపిల్లల గురించే ఆలోచించా'' అని ఆమిర్ ఖాన్ తెలిపారు.

అనంతరం ఆయన సల్మాన్ ఖాన్‌తో అనుబంధం గురించి మాట్లాడారు. ''సల్మాన్ ఖాన్ నేను గతంలో 'అందాజ్ అప్నా అప్నా' కోసం కలిసి వర్క్ చేశాం. ఆ సినిమా షూటింగ్‌కి సల్మాన్ ఎప్పుడూ టైమ్‌కి వచ్చేవాడు కాదు. దాంతో మా మధ్య సరిగ్గా మాటలు ఉండేవి కాదు. తను ఇతరులతో కలవడనుకున్నా. నా మొదటి భార్య రీనా దత్తా నుంచి విడిపోయినప్పుడు నేనెంతో కుంగుబాటుకు లోనయ్యా. అప్పుడు సల్మాన్ నన్ను కలవడానికి మా ఇంటికి వచ్చాడు. చాలా సేపు మేమిద్దరం మాట్లాడుకున్నాం. ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. అలా మా మధ్య స్నేహం ఏర్పడింది'' అని చెప్పారు.

## సాయం చేయమంటూ రోడ్డుపై ఏడ్చేశా: 'దసరా' విలన్

మలయాళ నటుడు, 'దసరా' ఫేమ్ విలన్ షైన్ టామ్ చాకో ఇంట ఇటీవల విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఆయన కుటుంబం ప్రయాణిస్తున్న కారుకు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆయన తండ్రి సీపీ చాకో మృతి చెందారు. ఈ విషాదాన్ని ఉద్దేశించి తాజాగా ఓ స్థానిక యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షైన్ టామ్ చాకో స్పందించారు. ఈ ఘటనను తాను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. కళ్లు మూసి తెరిచేలోపు ప్రమాదం జరిగిందన్నారు. ''ఆరోజు ఉదయం అమ్మానాన్న, నేను, నా సోదరుడు కారులో ప్రయాణిస్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. నేను వెనుక సీటులో కూర్చొని నిద్రపోతున్నా. రెండు, మూడు సార్లు మెళకువ రావడంతో నాన్నతో మాట్లాడుతూ పడుకున్నా. ఒక్కసారిగా ఉలిక్కిపడి నిద్రలేచా. చూస్తే మా కారుకు ప్రమాదం జరిగింది. నాకు ఏమీ అర్థం కాలేదు. మేమంతా రోడ్డు మీద ఉన్నామనే విషయం కూడా అర్థం కాలేదు. అమ్మ షాక్‌కు గురయ్యారు. 'మనం ఎందుకు రోడ్డు మీద ఉన్నాం. ఎక్కడికి వెళ్తున్నాం?' అని ప్రశ్నించారు. మా నాన్నను ఎన్నిసార్లు పిలిచినా పలకలేదు. ఎన్నోసార్లు యాక్సిడెంట్స్ గురించి విన్నాను, చూశాను తప్ప తొలిసారి ఇలాంటి ఘటన ఎదుర్కొన్నా. 'దయచేసి ఎవరైనా సాయం చేయండి. మమ్మల్ని ఆస్పత్రికి తీసుకువెళ్లండి' అంటూ ఏడ్చేశాను'' అని షైన్ టామ్ చాకో చెప్పారు.ఈ ప్రమాదం ఎలా జరిగిందనే విషయం తనకు పెద్దగా గుర్తు లేదన్నారు. ఆరోగ్య పరమైన కారణాల దృష్ట్యా తాను కొంతకాలంగా చికిత్స తీసుకుంటున్నానని.. దానివల్ల ఎక్కువ సేపు నిద్రలో ఉంటున్నానని చెప్పారు. ప్రమాదం జరిగిన రోజు కూడా తాను ఆ మందులు తీసుకున్నట్లు చెప్పారు. అందుకే ఏం జరిగిందో తనకు తెలియదన్నారు. ఈ ప్రమాదంలో తనకు గాయాలయ్యాయని.. సుమారు 30 కుట్లు పడ్డాయని తెలిపారు. తన తల్లి, సోదరుడికి కూడా స్వల్ప గాయాలయ్యాయన్నారు. తండ్రి మరణాన్ని తాము ఇంకా జీర్ణించుకోలేకపోతున్నామని వెల్లడించారు.






## పంత్ ఆ విన్యాసాలే వద్దు.. రిషబ్‌కు వార్నింగ్ ఇచ్చిన డాక్టర్

టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ 2022 డిసెంబర్‌లో ఘోర కారు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటన నుంచి కోలుకున్న పంత్ తిరిగి మైదానంలోకి అడుగుపెట్టి అదరగొడుతున్నాడు. అయితే, ఐపీఎల్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో, ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో సెంచరీ చేసిన తర్వాత పంత్ సోమర్‌సల్ట్ విన్యాసం చేస్తూ సంబరాలు చేసుకుంటున్నాడు. దీనిపై పంత్‌కు చికిత్స అందించిన డాక్టర్ దిన్షా పార్దివాలా స్పందించారు. తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. అలాంటి విన్యాసాలు పంత్ బాడీపై ఎలాంటి ప్రభావం చూపవన్నారు. కానీ, సోమర్‌సల్ట్ అనవసరమని పంత్‌ను హెచ్చరించారు.'జిమ్నాస్ట్ ఏ విధంగా అయితే శిక్షణ పొందుతాడో పంత్ అలాగే ట్రైనింగ్ అయ్యాడు. అతను చాలా చురుకైనవాడు. చాలా ఫ్లెక్సిబుల్‌గా ఉంటాడు. అందుకే ఇలాంటి సోమర్‌సల్ట్ చేస్తున్నాడు. ఈ విన్యాసాలను అతను బాగా ప్రాక్టీస్ చేశాడు. ఫర్ఫెక్ట్‌గానే చేశాడు కూడా. కానీ, ఇది అనవసరం.'అని చెప్పారు. కారు ప్రమాదం నుంచి పంత్ బతికి బయటపడటం అదృష్టమని అన్నారు. అలాంటి ప్రమాదాల్లో మరణించే అవకాశాలే ఎక్కువని,పంత్ చాలా అదృష్టవంతుడని చెప్పారు.




## ద్రవిడ్ అప్పుడే తప్పుకుంటానని చెప్పాడు : రోహిత్ శర్మ

టీమిండియా టీ20 వరల్డ్ కప్ గెలిచి ఆదివారంతో ఏడాది పూర్తయ్యింది. ఈ పొట్టి ప్రపంచకప్ కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలతోపాటు అప్పటి హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు ఎంతో స్పెషల్. ఈ ప్రపంచకప్ విజయం తర్వాత రోహిత్, కోహ్లీ, జడేజా టీ20లకు గుడ్ బై చెప్పిన విషయం తెలిసిందే. మరోవైపు, ఆటగాడిగా ప్రపంచకప్ గెలవని ద్రవిడ్ హెడ్ కోచ్‌గా తన కల నెరవేర్చుకున్నాడు. టీ20 వరల్డ్ కప్‌తో ప్రధాన కోచ్‌గా అతని పదవీకాలాన్ని ఘనంగా ముగించాడు.

అయితే, ద్రవిడ్ 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ ఓటమితో చాలా నిరాశ చెందాడట. హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకోవాలనుకున్నాడట. కానీ, రోహిత్ శర్మ ద్రవిడ్‌ను టీ20 వరల్డ్ కప్ వరకు కొనసాగాలని ఒప్పించాడట. ఈ విషయాన్ని రోహిత్ శర్మ తాజాగా ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేశాడు. 'రాహుల్ భాయ్ 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత పదవీ విరమణ చేయాలనుకున్నాడు. 'మరో ఆరు నెలల్లో మరో ప్రపంచకప్ వస్తుంది. ఇక్కడి వరకు వచ్చాం. మరోసారి ప్రయత్నిద్దాం.'అని ద్రవిడ్‌కు చెప్పా. అతను కూడా ఒప్పుకున్నాడు. అప్పుడు అతను సరైన నిర్ణయం తీసుకున్నాడని ఇప్పుడు కూడా చెబుతా.'అని రోహిత్ చెప్పుకొచ్చాడు.



## సౌతాఫ్రికాతో తొలి టెస్ట్.. శతక్కొట్టిన సీన్ విలియమ్స్.. పోరాడుతున్న జింబాబ్వే

బులవాయో వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో జింబాబ్వే వెటరన్ బ్యాటర్ సీన్ విలియమ్స్ అద్భుతమైన సెంచరీతో అదరగొట్టాడు. జట్టు కష్టాల్లో (23/2) ఉన్నప్పుడు బరిలోకి దిగి 121 బంతుల్లో 12 ఫోర్ల సాయంతో సెంచరీ పూర్తి చేశాడు. 38 ఏళ్ల విలియమ్స్‌కు టెస్ట్‌ల్లో ఇది ఆరో శతకం.

సెంచరీ అనంతరం కూడా విలియమ్స్ పోరాటం కొనసాగిస్తూ జింబాబ్వేను గౌరవప్రదమైన స్కోర్ దిశగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. విలియమ్స్ ప్రస్తుతం 134 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాడు. అతనికి జతగా మసెకెస (4) క్రీజ్‌లో ఉన్నాడు.

రెండో రోజు మూడో సెషన్ సమయానికి జింబాబ్వే 7 వికెట్లు కోల్పోయి 242 పరుగులు చేసింది. ఆ జట్టు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 176 పరుగులు వెనుకపడి ఉంది. జింబాబ్వే ఇన్నింగ్స్‌లో కైటానో 0, వెల్చ్ 4, క్రెయిగ్ ఎర్విన్ 36, వెస్లీ మెదెవెరె 15, మసొరే 7, ట్సిగా 9, మసకద్జ 4 పరుగులు చేసి ఔట్ కాగా.. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్ (19) రిటైర్ట్ హర్ట్‌గా (తలకు గాయం) వెనుదిరగాడు.

బెన్నెట్ ఈ మ్యాచ్‌లో తిరిగి బరిలోకి దిగడు. అతని స్థానంలో మసొరేను కన్‌కషన్ సబ్‌స్టిట్యూట్‌గా ప్రకటించింది జింబాబ్వే మేనేజ్‌మెంట్. సౌతాఫ్రికా బౌలర్లలో యూసఫ్ కోడి, వియాన్ ముల్డర్ తలో 3 వికెట్లు పడగొట్టగా.. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.

అంతకుముందు సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 418 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. లుహాన్ డ్రి ప్రిటోరియస్ (153), కార్బిన్ బాష్ (100 నాటౌట్) సెంచరీలతో కదంతొక్కారు. డెవాల్డ్ బ్రెవిస్ (51) మెరుపు అర్ధ సెంచరీతో రాణించారు. మిగతా ఆటగాళ్లలో టోని డి జోర్జి 0, బ్రీట్జ్కీ 13, ముల్డర్ 17, బెడింగ్హామ్ 0, వెర్రిన్ 10, కెప్టెన్ కేశవ్ మహారాజ్ 21, కోడి యూసఫ్ 27, మఫాకా 9 (నాటౌట్) పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో చివంగ 4, ముజరబానీ 2, మసరద్జ, మసెకెస తలో వికెట్ తీశారు.

**ఫ్లవర్ సరసన విలియమ్స్**

ఈ మ్యాచ్‌లో సెంచరీతో విలియమ్స్ జింబాబ్వే మాజీ ఆటగాళ్లు గ్రాంట్ ఫ్లవర్, బ్రెండన్ టేలర్ సరసన చేరాడు. ఫ్లవర్, టేలర్, విలియమ్స్ టెస్ట్‌ల్లో తలో ఆరు సెంచరీలు చేసి జింబాబ్వే తరఫున ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు. టెస్ట్‌ల్లో జింబాబ్వే తరఫున అత్యధిక సెంచరీల రికార్డు ఆండీ ఫ్లవర్ పేరిట ఉంది.

# త్వరలోనే ఆసియా కప్.. భారత్-పాక్ మధ్య మ్యాచ్ ?



టీమిండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మరోసారి మ్యాచ్ జరిగే ఛాన్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏసియన్ క్రికెట్ కౌన్సిల్ ఈ మేరకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం అందుతుంది. 2025 ఆసియా కప్ టోర్నమెంట్ ను ఈ ఏడాది చివర లో నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నారు. టి20 ఫార్మాట్లో ఈ టోర్నమెంట్ జరిగే ఛాన్సులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అంటే సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమిండియా అభ్యర్థిలోకి దిగుతుంది అన్నమాట.ఇక ఈ టోర్నమెంట్లో కేవలం 6 జట్లు మాత్రమే పాల్గొంటాయి. పాకిస్తాన్ అలాగే టీమిండియా, బంగ్లాదేశ్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్ అలాగే యూఏఈ జట్లు తలపడబోతున్నాయి. ఇండియా అలాగే పాకిస్తాన్ రెండు జట్లు కూడా ఒకే గ్రూపులో ఉండే ఛాన్సులు ఎక్కువగా ఉన్నాయి. అయితే.. ఈ టోర్నమెంట్ మొత్తం యూఏఈ లో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. జులై మొదటి వారంలో ఏసియన్ క్రికెట్ కౌన్సిల్ సభ్యులందరూ సమావేశమై... ఈ టోర్నమెంట్ కు సంబంధించిన షెడ్యూల్ పై చర్చ నిర్వహించబోతున్నారట.

అన్ని ఓకే అయితే సెప్టెంబర్ మాసంలో ఈ టోర్నమెంట్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే నెలలో ఈ టోర్నమెంట్ కు సంబంధించిన పూర్తిస్థాయి షెడ్యూల్ కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఒకవేళ పాకిస్తాన్ అలాగే ఇండియా మధ్య ఫైట్ ఉంటే.. ఆ రోజు జనాలు ఎక్కువగా మ్యాచ్ చూసే అవకాశాలు ఉన్నాయి. మొన్నటి యుద్ధం తర్వాత ఈ రెండు జట్లు.. మొదటిసారి తలబడతాయన్నమాట.

# 17 ఏళ్ల తర్వాత నెరవేరిన పొట్టి కప్ కల.. రోహిత్, కోహ్లీల వీడ్కోలుకు నేటికి ఏడాది




భారత క్రికెట్‌లో జూన్ 29, 2024కు ఓ ప్రత్యేకత ఉంది. టీమ్ఇండియా రెండో టీ20 ప్రపంచ కప్ సాధించి సరిగ్గా నేటికి ఏడాది. రోహిత్ శర్మ నేతృత్వంలోని భారత జట్టు బార్బడోస్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్‌లో 7 పరుగుల తేడాతో గెలిచి విశ్వవిజేతగా నిలిచింది. 17 ఏళ్ల నిరీక్షణ తర్వాత భారత్ పొట్టి కప్పును సాధించడం విశేషం. ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం రోహిత్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20 కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించారు. 2024 టీ20 వరల్డ్ కప్ సాధించి రాహుల్ ద్రవిడ్ కూడా సగర్వంగా కోచ్ బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యాడు. వరల్డ్ కప్ గెలిచిన తర్వాత ఆటగాళ్లంతా అతడిని ఎత్తుకొని సంబరాలు చేసుకుని గొప్పగా వీడ్కోలు పలికారు.

**హార్దిక్ ఎమోషన్.. పిచ్‌పై మట్టి రుచి చూసిన రోహిత్**

2024 ప్రపంచ కప్ ముందు వరకు ముంబయి ఇండియన్స్ కెప్టెన్సీ విషయంలో రోహిత్, హార్దిక్ మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు వచ్చాయి. అయితే, ఫైనల్ అనంతరం వాటన్నింటికి చెక్ పడింది. హార్దిక్ కన్నీళ్లు పెట్టుకుని భావోద్వేగానికి గురికాగా.. రోహిత్ అతడిని హత్తుకుని ఓదార్చాడు. టీమ్ఇండియాకు రెండో టీ20 ప్రపంచ కప్ అందించిన బార్బడోస్ మైదానం పిచ్‌ను జీవితాంతం గుర్తుంచుకునేలా.. రోహిత్ పిచ్‌పై ఉన్న మట్టిని నోట్లో వేసుకున్నాడు. అప్పట్లో ఈ వీడియో వైరల్‌గా మారింది.

**'రోబో'లా హిట్‌మ్యాన్.. చరిత్రలో నిలిచిపోయే సూర్య క్యాచ్**

టీ20 ప్రపంచ కప్‌ను అందుకొనే సమయంలో రోహిత్ 'రోబో'లా వచ్చాడు. డబ్ల్యూడబ్ల్యూఈ స్టార్ రిక్ ఫ్లెయిర్ స్టైల్‌లో ఇలా చేశాడు. రోహిత్‌ను ఇలా రమ్మని కుల్‌దీప్ యాదవ్ చెప్పాడు. చివరి ఓవర్‌లో మొదటి బంతికి డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ని బౌండరీ లైన్ వద్ద తన శరీర బరువును నియంత్రించుకుంటూ సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా అందుకున్నాడు. అప్పటికి సఫారీల చేతిలో ఉన్న మ్యాచ్ ఈ క్యాచ్‌తో భారత్ వైపు మళ్లింది. ఈ క్యాచ్ సూర్య కెరీర్‌లోనే కాకుండా భారత క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**కోహ్లీ, అక్షర్ కీలక ఇన్నింగ్స్‌లు**

టోర్నీలో విఫలమైన కోహ్లీ.. (76; 59 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫైనల్‌లో మాత్రం అదరగొట్టాడు. రోహిత్ (9), పంత్ (0), సూర్యకుమార్ (3) విఫలమైన వేళ క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్ (47; 31 బంతుల్లో) కూడా విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో భారత్ 7 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. బౌలింగ్‌లో హార్దిక్ పాండ్య (3/20), బుమ్రా (2/18), అర్ష్‌దీప్ (2/20) సమష్టిగా రాణించి సఫారీలను 169/8కి కట్టడి చేసి భారత్‌కు చిరస్మరణీయమైన విజయాన్ని అందించారు.

# టీమిండియా చేతిలో దారుణ ఓటమి.. ఇంగ్లండ్ జట్టుకు మరో షాక్






నాటింగ్హామ్ వేదికగా నిన్న (జూన్ 28) జరిగిన తొలి టీ20లో ఇంగ్లండ్‌పై భారత మహిళల క్రికెట్ జట్టు 97 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 10 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధన విధ్వంసకర శతకం (62 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 112 పరుగులు) సాధించి టీమిండియాను గెలిపించింది.

ఈ సెంచరీతో మంధన మూడు ఫార్మాట్లలో శతకాలు చేసిన తొలి భారత మహిళా ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. మంధన కేవలం 51 బంతుల్లోనే సెంచరీ మార్క్‌ను అందుకుంది. తద్వారా మహిళల టీ20ల్లో ఐదో ఫాస్టెస్ట్ సెంచరీని, భారత్ తరఫున రెండో ఫాస్టెస్ట్ సెంచరీని (హర్మన్49 బంతుల్లో) నమోదు చేసింది.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. మంధన శతక్కొట్టడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. అనంతరం 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్.. భారత బౌలర్ల ధాటికి కేవలం 113 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో కడప అమ్మాయి శ్రీచరణీ నాలుగు వికెట్లతో సత్తాచాటింది. ఆమెతో పాటు దీప్తీ శర్మ, రాధా యాదవ్ తలో రెండు వికెట్లు సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో కెప్టెన్ సీవర్ బ్రంట్ (66) టాప్ స్కోరర్‌గా నిలిచింది.ఓటమి బాధలో ఉన్న ఇంగ్లండ్‌కు మరో షాక్

ఓటమి బాధలో ఉన్న ఇంగ్లండ్‌కు మరో షాక్ తగిలింది. స్లో ఓవర్ రేట్ కారణంగా ఆ జట్టు మ్యాచ్ ఫీజ్‌లో 10 శాతం జరిమానాగా విధించబడింది. నిర్ణీత సమయంలోగా ఇంగ్లండ్ రెండు ఓవర్లు వెనుకపడింది. ఓవర్‌కు 5 శాతం చొప్పున ఐసీసీ 10 శాతం మ్యాచ్ ఫీజ్‌ను జరిమానాగా విధించింది.

ఐసీసీ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో ఇది ఆర్టికల్ 2.22 నిబంధన ఉల్లంఘన కిందికి వస్తుంది. ఐసీసీ జరిమానాను ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ స్వీకరించింది. ఇంగ్లండ్ జట్టులోకి సభ్యులందరికీ ఈ జరిమానా వర్తిస్తుంది.

కాగా, ఇంగ్లండ్ మహిళల టీ20 క్రికెట్ చరిత్రలో ఇదే అతి పెద్ద ఓటమి. టీ20ల్లో ఇంగ్లండ్‌పై 200 ప్లస్ స్కోర్ చేసిన రెండో జట్టుగా భారత్ రికార్డుల్లోకెక్కింది. రెండో టీ20 బ్రిస్టల్ వేదికగా జులై 1న జరుగనుంది.